సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

శనివారం 01 ఫిబ్రవరి 2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

# వెదురు వస్తువుల తయారీతో ఆర్థిక అభివృద్ధి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

వెదురు వస్తువుల తయారీతో సంఘాల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడా గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న వెదురు ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెదురుతో వినూత్న వస్తువులు తయారు చేసే ప్రణాళిక రూపొందించాలన్నారు. యూనిట్ పూర్తి చేసే లోపు అవసరమైన వెదురు నిల్వల సేకరణకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. నాణ్యమైన పరికరాలను



ఉపయోగించాలని,పరికరాల వినియోగంలో భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి రామకృష్ణ తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటశాలతో పాటు విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బందితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తుల ప్రక్రియ

# త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని, బయో మైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు. అన్ని వార్డులలో నిరంతరాయంగా ప్రతిరోజు త్రాగునీటి సరఫరా జరిగేలా పర్యవేక్షించాలని, వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, సరైన అనుమతులు లేని నిర్మాణాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10 రోజులలోగా రియలెస్టిక్ బడ్జెట్ తయారుచేసి నివేదిక సమర్పించాలని, మున్సిపల్ పరిధిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుధ్య వాహనాలను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన ప్రాంతాలలో నూతన వాహనాల కొనుగోలు కొరకు తీసుకోవలసిన చర్యలపై నివేదిక అందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

నాగోబాకు ప్రత్యేక పూజలు చేసిన

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా

- **సమస్యల పరిష్కారానికే దర్బార్**
- **దేశంలోనే 2వ అతి పెద్ద గిరిజన జాతర**
- **నాగోబా సన్నిధిలో నిర్వహించే ప్రజా దర్బార్79వది**

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

కేస్లాపూర్ నాగోబా జాతర సందర్భంగా శుక్రవారం నిర్వహించిన



నాగోబా దర్బార్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, తదితరులు.అనంతరం కొమురంభీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మెస్రం వంశీయులు బస చేసిన గోవడ్, భక్తులకు కల్పించిన వసతులను, వారు తయారు చేస్తున్న వంటలను పరిశీలించారు. ( మిగితా...2లో )

---

మున్సిపల్ అభివృద్ధికి

# అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

**- పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి దిశగా అధికారులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డు, మండలంలోని కన్నాల గ్రామంలో అమృత్ 2.0 పనులను బెల్లంపల్లి ఆర్డిఓ హరికృష్ణ,



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా (మిగితా2లో)

---

బాసరలో వసంత పంచమి వేడుకల నిర్వహణ

# ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి (బాసర న్యూస్) జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**

వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన (మిగితా2లో)

సూర్య
శనివారం 01 ఫిబ్రవరి 2025

# నాగోబాకు ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

నాగోబా దర్బార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని మాట్లాడుతూ నాగోబా దర్బార్‌లో అర్జీదారులు తమ సమస్యల పై దరఖాస్తులను సమర్పించుటకు అన్ని శాఖలకు సంబంధించిన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అర్జీలను అర్జీదారులు సంబంధిత అధికారులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.గతంలో స్వీకరించిన దరఖాస్తుల సమస్యలను ఐటీడీఏ పీవోతో కలసి పరిష్కరించడం జరిగిందనీ,ఇంతకుముందు







కమిటి సభ్యులు కొన్ని సమస్యలను చెప్పడం జరిగిందనీ, వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఐటీడీఏ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం, అన్ని ఆశ్రమ పాఠశాలలో గిరిజన పోషణ మిత్ర ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరోగ్య పాఠశాల కు శ్రీకారం చుట్టి విద్యార్థుల్లో అవగాహనను కల్పించడం జరుగుతుందని అన్నారు.భారత దేశంలో రెండవ అతిపెద్ద గిరిజన జాతర విశిష్టత పై దేశ నలుమూలల తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలని, మెస్రం వంశీయుల కట్టుబాట్లు, సంస్కృతి సంప్రదాయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు.తొలిసారి 1942లో నిర్వహించిన దర్బార్ హేమన్ డార్ఫ్ ఆధ్వర్యంలో జరిగిందని, నాగోబా జాతర సందర్భంగా ఈ సారి నాగోబా సన్నిధిలో నిర్వహించే దర్భారుకు 78 సంవత్సరాలు పూర్తి చేసుకొని 79 లోకి అడుగుపెడుతున్నదని అన్నారు. ఈ దర్బార్‌లో గిరిజనులు అధికారుల వద్ద తమ సమస్యలను విన్నవించి అధికారుల ద్వారా వారి వినతులు పరిష్కారం అయ్యేవని



ఆసియాలో 2వ అతిపెద్ద ఆదివాసీ వేడుక నాగోబా జాతర వైభవంగా కొనసాగుతోందన్నారు. గత మూడు రోజుల నుండి నాగోబా జాతరకు భక్తుల రద్దీ ఎక్కువగా పెరుగుతుందని, నాగోబ జాతరలో దర్బార్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దర్బార్‌లో స్వీకరించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిన్న సాయంత్రం గురువారం మొదటిసారిగా కళ ప్రదర్శన నిర్వహించడం జరిగిందనీ, కేస్లాపూర్‌లోని నాగోబా జాతరలో దర్బార్ రోజున కళ ప్రదర్శన ప్రతీ సారి నిర్వహించడం , ఈసారి ప్రభుత్వం నాగోబా జాతర దర్బార్ కంటే ముందు గురువారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం మొదటి సారిగా నిర్వహించడం, అందులో హైదారాబాద్ టీం కళాకారులతో పాటుగా జిల్లా స్థాయి కళాకారులు పలు గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం, డ్యాన్స్‌లు చేయడం అందరి చూపరులను ఆకట్టుకుని, విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఎఎస్పీ ఖజల్, ఎఫ్‌డిఓ. రేవంత్ చంద్ర,సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ ,ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మెస్రం వంశీయులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో వసంత పంచమి వేడుకల నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి...**

గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో



ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలనిసూచించారు.అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం విఐపి గెస్ట్ హౌస్‌లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్,తహసిల్దార్ పవన్ చంద్ర,రెవెన్యూ,పోలీస్, పంచాయతీ,దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ అభివృద్ధికి అధికారులు

# సమిష్టిగా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. మున్సిపల్ ప్రత్యేక అధికారులు వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, తదనగుణంగా సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు



తరలించాలని, వీటిలో ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి కంపోస్ట్ షెడ్డుకి తరలించి సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 కార్యక్రమం పనులను సమర్ధవంతంగా నిర్వహించాలని,వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని లంబడి తండా గ్రామంలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వం పిల్లలు, మహిళల సంక్షేమం దిశగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.

# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి

**మంచిర్యాల కలెక్టరేటు,సూర్య మేజర్ న్యూస్ :**

బాలికల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. శుక్రవారం బేటి బచావో - భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో




ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువులపై ప్రత్యేక శ్రద్ధ కలిగి, ఉత్తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. బాలికలు, మహిళల సంక్షేమం కోసం న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏదైనా సలహా కోసం డిఎల్ఎస్ఎ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 లో సంప్రదించాలని తెలిపారు. ప్రతి ఆడపిల్ల సమాజంలో భద్రతాయుతమైన జీవనాన్ని గడిపే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం జిల్లా మహిళా, సంక్షేమ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఆపత్కర పరిస్థితిల్లో బాలికలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సంప్రదించాలని తెలిపారు. పిల్లల రక్షణ కొరకు పోక్సో చట్టం ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని, బాలికలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సౌజన్య, డిస్ట్రిక్ట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మహమ్మద్ సందాని, మహిళా సాధికారత కేంద్రం, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేయరు..

# చేయనీయరు

**- బీఆర్ఎస్ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి - పదేండ్లలో మీరు చేసిన తప్పుల చిట్టాలు విప్పుతాం - ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి - రైతులు అధైర్య పడొద్దు, వ్యవసాయ యోగ్యత గల భూమికి భరోసా - బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ మండిపాటు**

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్ :**

బీఆర్ఎస్ నేతలు అభివృద్ధి చేయరు. వేరేవారిని చేయనివ్వరని,వారికి మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ మండిపడ్డారు. తిర్యాణి మండల కేంద్రంలోని వారి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదంటూ ధ్వజమెత్తారు. కావాలనే రైతులను రెచ్చగొట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఉసిగొల్పడం, బురదజల్లే ప్రయత్నాలు చేయడం వంటివి మానుకోవాలని హితవు పలికారు. లేదంటే గత ప్రభుత్వంలో చేసిన అనేక తప్పుల చిట్టాలను విప్పుతామని, నేతల జాతకాలను బయటపెడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత



వ్యాఖ్యలను, విమర్శలను ఖండించారు. మండలంలో ప్రధాన రహదారులతోపాటు గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానించే అంతర్గత రోడ్లను నూతనంగా నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ మండలాన్ని ఎక్కడ అభివృద్ధి చేశారో చూపాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కటి కూడా మంజూరు చేయలేకపోయిందని, పేద ప్రజలకు అవసరమైన రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేశారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని రేషన్ కార్డులను మంజూరు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందనన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఇచ్చిన అనేక హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటోందని పేర్కొన్నారు. అలాగే మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ చేసి రైతులకు రుణ విముక్తి కల్పించిందన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు మాటిచ్చి తప్పింది నిజం కాదా అంటూ నిలదీశారు. కోట్లాది రూపాయలు అప్పులు చేసి పోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడులు తీసుకొచ్చి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేస్తోందనన్నారు. కేవలం రాజకీయ లబ్ది పొందడానికే బీఆర్ఎస్ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని,రైతులను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కేవలం 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతులను మభ్యపెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వమని, వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు తప్పకుండా రైతు భరోసా జరుగుతుందనన్నారు. ఏమైన సమస్య ఉంటే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి రైతు కుటుంబానికి న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. రంగాలలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీని ఇచ్చారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ నుండి వచ్చిన దుర్గం రాజయ్యను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిత్తారి సాగర్, నాయకులు పెరుమాండ్ల వెంకటేశం గౌడ్, గద్దల మొగిలి, బుద్దె విజయ్, సిడం జగన్నాథరావు,గోవిందుల సైయలు, బొల్లం శంకర్, మాజీ సర్పంచ్ తుంరం గోపాల్,వల్క రాంచందర్, జుమ్మిడి కిష్టయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు పడగల అమర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయికిరణ్, యూత్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్,యూత్ ఉపాధ్యక్షులు పులిశెట్టి రాజశేఖర్ అన్నం వెంకటేష్, నానవేణి కొమరయ్య, అంకతి శ్రావణ్, మారనేని తిరుపతి, శేఖర్ పంద్రం దౌలత్రావు కృష్ణారావు, కోవా శంకర్ పులి కొమురయ్య, యువరాజ్, పులి వెంకటేష్,బొల్లం సురేష్,రంజిత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బెల్లంపల్లి కన్నాల గ్రామపంచాయతీలో పులి సంచారం

### - ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల సూచన

**బెల్లంపల్లి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల బుగ్గ గూడెంకు వెళ్లే దారిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు శుక్రవారం ఉదయం తెలపడంతో అటవీ క్షేత్ర అధికారి పూర్ణచందర్ అధికారులతో కలిసి పులి పాదముద్రలు గుర్తించి ధ్రువీకరించారు. బుగ్గ గూడెం, కన్నాల గ్రామ సమీప పంట పొలాలు సాగు చేసే రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులికి ఎటువంటి ఉచ్చులు అమర్చ రాదని, పులి కదలికలు ఏమైనా తెలిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు తెలపాలని కోరారు. రేంజర్ వెంట డిప్యూటీ రేంజర్లు సతీష్, ప్రవీణ్ నాయక్,అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అటవీ శాఖ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని అఖిలపక్ష నాయకుల తీర్మానం

**జన్నారం,సూర్య మేజర్ న్యూస్:**



వాహనాల రాకపోకలపై అటవీ శాఖ విధించిన అన్ని రకాల ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని అఖిలపక్ష నాయకులు శుక్రవారం జన్నారం హరిత రిసార్ట్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అటవీ శాఖ అధికారులు ప్రజలపై ఆంక్షల పేరిట అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. దేశంలో ఎక్కడా లేని ఆంక్షలను జన్నారం మండల రహదారులపై అటవీ అధికారులు విధించి మండలాన్ని అభివృద్ధి చెందకుండా ప్రజల జీవన స్థితిగతులు, జీవనోపాధి దెబ్బతినే విధంగా వాహనాల రాకపోకలపై ఆంక్షలు పెట్టి ప్రజల స్వాతంత్రాన్ని కాలరాయటం జరుగుతుందని తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. చెక్ పోస్ట్ ల వద్ద ఈ ప్రాంతం వాళ్లమే అని ఆధార్ కార్డు చూపించి రావాలి అని, దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఉన్న పరిస్థితిని అటవీ అధికారులు సృష్టిస్తున్నారని, అసలు దేశంలో అనేక ప్రాంతాల్లో ఇంతకంటే దట్టమైన అడవి ఉన్నప్పటికీ, రోడ్లపై వన్యప్రాణుల సంచారం ఉన్నప్పటికీ ఇక్కడ విధించిన ఆంక్షలు దేశవ్యాప్తంగా ఎక్కడా లేవని అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి తపాలపూర్ చెక్ పోస్ట్ వద్ద అటవీశాఖ అధికారులు తాగి విధులు నిర్వహిస్తూ జన్నారంకు చెందిన ముబీన్ అనే వ్యక్తి ఫోటో తీసినందుకు దాడి చేసి బలవంతంగా మొబైల్ గుంజుకొని, నానా బూతులు తిడుతూ సుమారు ఐదు గంటలపాటు ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని ఇదే పరిస్థితి కొనసాగించడం జరిగితే ఇక్కడి ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దీనిపై తెలంగాణ రాష్ట్రం కోసం ఏ విధంగా స్పందించామో అదే తరహాలో స్పందిస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పార్టీలకు అతీతంగా రావాల్సిన అవసరం ఉందని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ల గుర్తింపు కార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆసిఫాబాద్ , 31 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండాలు గుర్తింపు కార్డు, ధ్రువపత్రం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు



భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ట్రాన్స్ జెండర్లకు జీవనోపాధి క్రింద వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని స్థిరమైన ఆదాయాన్ని పొంది సాధారణ జీవనాన్ని గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 42 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డు, ట్రాన్స్ జెండర్ ధృవపత్రం అందజేయడం జరిగిందని, వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవికుమార్ ను సంప్రదించాలని తెలిపారు.

## అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్ళే వాహనాలకు పర్యావరణ రుసుము

### - జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్

**మంచిర్యాల,జనవరి 31, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలోని చెన్నూరు డివిజన్ ప్రాణహిత కృష్ణ జింకల వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే వాహనాల నుండి పర్యావరణ రుసుము వసూలు చేయడం కొరకు ప్రతిపాదించడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు డివిజన్ పరిధిలోని ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంలోకి ప్రవేశించే వాహనాలకు పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు యెంచపల్లి రక్షిత అటవీ ప్రాంతంలోని కంపార్ట్మెంట్ నం. 329లో,కోటపల్లి క్షేత్రంలోని పార్పల్లి, చెన్నూర్ క్షేత్రంలోని కిష్టంపేట బీట్ వై -జంక్షన్ వద్ద 2 చెక్ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే రహదారిలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటర్ బాటిల్లు, విస్మరించిన ఆహార పదార్థాలు లేకుండా ఉంచడం ప్రధాన ఉద్దేశంగా పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.

## పాఠశాల స్థలం కబ్జాపై జిల్లా కలెక్టర్ , ఆర్ డి ఓ కు గ్రామస్తుల ఫిర్యాదు

**భీమిని, జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం వడాల గ్రామంలో ప్రథమిక పాఠశాలకు కేటాయించిన 36 గుంటల స్థలంలో కొంత స్థలం కబ్జా చేశారు గతంలో ఎన్నో సార్లు మండల తహసిల్దార్కు,విద్యాధికారికి విన్నవించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం గ్రామానికి చెందిన యువకులు పాఠశాల కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయడంపై బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ మరియు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుంటామని సంబంధిత తహసిల్దార్కు సమాచారాన్ని అందించి,పాఠశాల స్థలం ఎంతవరకు ఉంది ,ఎంతవరకు ఆక్రమణ గురైంది అనే విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చాడని యువకులు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను ఎవరు ఆక్రమించిన శిక్ష అర్హులు అవుతారని పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడం చట్టరీత్యా నేరం అవుతుందని యువకులకు తెలిపినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న బెల్లంపల్లిలో హెూమం

## ...శివ పార్వతుల కళ్యాణం

**బెల్లంపల్లి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి దినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 26న బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి బాలగంగాధర్ తిలక్ క్రీడ మైదానంలో తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూమం, శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కంటే వాడ నగేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రత్నం రాజంలు తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ విశిష్టతలను రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ఉదయం 8 గంటలకు హెూమం కార్యక్రమం చేపట్టినట్లు




వారు తెలిపారు. రూ,,1116 లు చెల్లించి పేర్లు నమోదు చేసుకున్న దంపతులు ఈహెూమంలో పాల్గొంటారన్నారు.ఇదే రోజు సాయంత్రం 4 గంటలకు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఏరియా లోగల రామాలయం నుండి పార్వతి అమ్మవారిని, పెద్ద బూద శివాలయం నుండి శివుని విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా ఊరేగించనున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదురుకోలు నిర్వహించి స్థానిక తిలక్ క్రీడా మైదానం వరకు తీసుకువచ్చి కళ్యాణ మహెూత్సవ ఘట్టాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. హెూమం, శివపార్వతుల కళ్యాణ మహెూత్సవ వేడుకలకు సంబంధించిన వివరాల కోసం 9550950950, 8019721128 సెల్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణ. మహెూత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తిలక్ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గెల్లి జయరాం యాదవ్, ముత్తె వెంకట రాజం పాల్గొన్నారు.

---

ఎస్టీ హెూదా సాధించేవరకు

# మాలీలు విశ్రమించరు

### ... మాలి మహా సంఘం

### రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కూలే.

**ఆదిలాబాద్ ,జనవరి 31 సూర్య మెజార్ న్యూస్ :**

గత 24 సంవత్సరాలుగా ఆంధ్రాలో ఎస్టీలుగా ఉండి తెలంగాణలో బీసీలుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు ఫూలే వారసులైన మాలి కులస్తులకు సామాజిక న్యాయం లభించాలని ఎస్టి హెూదా కోసం అనేక పోరాటాలు




చేసిన ఫలితంగా గత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించి మాలీలకు ఎస్టీ హెూదా కల్పనకు సహకరించాలని, అలాగే ప్రస్తుతమున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలిలకు ఎస్టీ హెూదా కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే వారసులకు సామాజిక న్యాయం అందించాలని కోరుతూ ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాద్ కు వెళ్లి వారి ని కలిసి విన్నవించనున్నట్లు అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. ఫిబ్రవరి 9వ తేదీన అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గోకుల్ బెన్ క్విట్ హాల్ యాదవ సంఘభవనం లోమాలి సంఘ రాష్ట్ర, జిల్లా, యువజన, మహిళ కమిటీల ఎన్నికలు జరగనున్నాయని ఇందులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘ క్రియాశీల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ మాలీ మహా సంగ జాతీయ అధ్యక్షులు విలాసరావు పాటిల్, సావిత్రిబాయి పూలే వంశీయులు నాయగావ్ సతర కి చెందిన దిలీప్ నేవ్సే మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు శివదాస్ మహాజన్, సత్యశోధక్ రఘునాథ్డోక్,మాలి మహా సంఘం గుజరాత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ రావు పూలే, మధ్యప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కైలాస్ వాగేలా, మాలి మహా సంఘం మహారాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజేంద్ర మహాదోలే లు హాజరవుతున్నార టు కాబట్టి మాలి సంగ క్రియాశీల కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంబన్న షిండే రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గురునులే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురుణులే, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ్ ఉత్తమ్ వాడగురే, కార్యవర్గ సభ్యులు దీపక్ మొహర్లే, శ్రీను ఆచారి, అంబదాస్ శెండే నందకిషోర్ నాగోష్టే,మురళీధర్ నాగోష్టే, గజానన్ మొహూర్లే,సంతోష్ చౌదరి, రామ్ కిషన్ షిండే శంకర్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**జన్నారం, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజాకవి గద్దర్ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ గద్దర్ ఆశయాలకి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గద్దర్ ప్రజలను ఎంతో చైతన్య పరిచారని, అలాంటి వ్యక్తిని ఎప్పటికీ గుండెల్లో దాచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, ఆయా పార్టీల నాయకులు మహమ్మద్ రియాజుద్దీన్, కడార్ల నరసయ్య, ఫజల్ ఖాన్, వెంకటేష్, దాసరి తిరుపతి, ఆడెపు లక్ష్మీనారాయణ, బత్తుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబుపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి.

### - బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం

**బెల్లంపల్లి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**

దళిత మహిళ ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు మరియు వారి అనుచరులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి అని బిఆర్ఎస్వి అధ్వర్యంలో స్థానిక ఆర్డీవో బెల్లంపల్లి కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్వి అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు అనే సమాచారంతో వాటిని కూల్చడానికి వెళ్లిన దళిత మహిళ అధికారిని అయిన బెల్లంపల్లి తాసిల్దార్ పై దురుసుగా ప్రవర్తిస్తు మాది అధికార పార్టీ మా వాళ్ళ నిర్మాణాలు ఎలా కులుస్తావు అని అమర్యాదగా, కించపరుస్తూ మాట్లాడిన మాజీ చైర్మన్ సూరిబాబు పై, వారి వెంట ఉన్న కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఆడెపు అరుణ్, బీఆరేస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు సబ్బని అరుణ్, మైనారిటీ అధ్యక్షులు అలీ భాయ్, బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల గోవి, దాసరి సతీష్, రంగ మహేష్, డగం చరణ్, టి.శ్రీనివాస్, రౌషన్, సురేష్ పాల్గొన్నారు.




## పదవి విరమణ పొందిన ఎంపీడీవోకు సన్మానం

**జన్నారం, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన ఎంపిడిఓ ఠాగూర్ శశికళ సూర్యనారాయణ దంపతులకు మండల కార్యదర్శులు ఫారెస్టు టి డి సిలో ఏర్పాటుచేసిన



సన్మాన కార్యక్రమంలో పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ 11 నెలలపాటు జన్నారం ఎంపీడీవో గ విధులు నిర్వహించిన శశికళ ఎలాంటి మచ్చ లేకుండా ప్రజలతో, సంబంధిత అధికారులతో సత్సంబంధాలు పెంచుకొని అభివృద్ధికి బాటలేశారని అన్నారు. మునుముందు రోజుల్లో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపీడీవో శశికళ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో జన్నారం మండల ప్రజలు అన్ని రకాలుగా తనకు సహాయ సహకారాలు అందించారని వారిని ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఈజీఎస్ ఏపీవో రవీందర్, మాజీ ఎంపీ ఓ రమేష్, గ్రామ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లఖావత్ శ్రీనివాస్, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముగిసిన కొమురం భీం స్మారక క్రికెట్ క్రీడలు

**బెజ్జూర్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్:**



బెజ్జూర్ మండలంలోని సులుగుపల్లి గ్రామపంచాయతీలో గతకొన్ని రోజులుగా కొనసాగుతున్న కొమరం భీమ్ స్మారక క్రికెట్ క్రీడలు శుక్రవారం ముగిశాయి.ఈ క్రీడల్లో సులుగుపల్లి జట్టు ప్రథమ స్థానం,బెజ్జూర్ జట్టు ద్వితీయ స్థానం సాధించాయి.ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 15 వేలు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సీడం సంతోష్,కర్పత రామయ్య,బొర్కుట్ అశోక్,ఆత్రం రామయ్య,తలండి మల్లేష్,ఆత్రం నందరం,కోర్త కళ్యాణ్,కెప్టెన్ నాగభూషణ్,పేదం కిషన్ రావు,నైతం నవీన్,పోరిశెట్టి వాగయ్య,క్రీడాకారులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి

**లక్ష్మణచందా, జనవరి 30,సూర్య మేజర్ న్యూస్.**

లక్ష్మణచందా మండలంలోని రాచపూర్ గ్రామానికి చెందిన నాయిడీ ప్రసాద్ (వయస్సు40) రోజువారి పనులు చేసుకుంటు ఉండగా ఆకస్మాతుగా గుండె నొప్పి వచ్చింది. కుటుంబికులు వెంటనే ఆసుపత్రి కి తరలించిగా నిర్మల్ చేరేలోగ మార్గ మధ్యలోనే మృతి చెందడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద మృతితో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగి పోయారు.

## బాలికల సంరక్షణ అత్యవసరం

### - మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ బి. శారద

**కెరెమెరి,31 జనవరి సూర్య మేజర్ న్యూస్**

బాలికల సంరక్షణ అత్యవసరం, బాలికల సంరక్షణకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ బి శారద అన్నారు.బేటి బచావ్ బేటి పడావవ్ దశాబ్ది ఉత్సవాలు భాగంగా శుక్రవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలంలోని మోడీ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారిక కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలు లో భాగంగా కోఆర్డినేటర్ శారద ముఖ్యఅతిథిగా పాల్గొని బేటి బచావ్ బేటి పడావ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అమ్మాయిల కంటే అబ్బాయిల శాతం ఎక్కువగా ఉందని అమ్మాయిల శాతాన్ని పెంచడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. అంతేకాకుండా బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు.ముఖ్యంగా హాస్టల్లో ఉండే బాలికలు నెలసరి సమయాల్లో పరిశుభ్రత పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భారతి,ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ సాగర్ , తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి

## - ఎం ఈ ఓ తొడిశెట్టి పరమేశ్వర్

**సోన్, జనవరి 31 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలని ఎంఈఓ తోడిశెట్టి పరమేశ్వర అన్నారు. శుక్రవారం మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో మాతృ, పితృ మూర్తికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు, నైతిక విలువలు తల్లిదండ్రులను, గురువులను,తోటి వారిని గౌరవించడం నేర్పాలని అన్నారు. తల్లిదండ్రుల మాట తూచా తప్పకుండా పాటించాలని,వారు పిల్లల కోసం పడుతున్న కష్టాన్ని తెలియజేశారు. కడ్తాల్ ప్రాథమిక పాఠశాలను ఆదర్శంగా తీసుకోని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రుల పాదాల పై పూలు వేసి పాదాభివందనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత రమేష్ బాబు, విజయవాణి, మంగమ్మ, రాధ, శైలజ, జ్యోతి, మధ్యాహ్న భోజన కార్మికులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం

**సోన్,జనవరి 31 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సాకేర గ్రామంలో గల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ అమేడ కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి త్యాగం కేవలం ఒక స్మృతి కాదు, అది ధర్మ మార్గంలో ఉంచడానికి ప్రేరణ అని అన్నారు. అంతకుముందు ఉదయం ఆలయంలో వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజా అభిషేకం హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షౌకత్ అలీ ఖాన్ జ్ఞాపకార్థం

## గ్రంథాలయం ఏర్పాటు కు ఎమ్మెల్యే వివేక్ హామీ

**మందమర్రి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

వికాస దీపిక ఎడ్యుకేషనల్ సొసైటీ, కేకే విద్యా విహార్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలసి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి గ్రంథాలయం ఏర్పాటు కొరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం వంద మంది మిత్రులతో సమానమని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు, విద్యార్థులు, ఉద్యోగులకు భవిష్యత్తు దిక్సూచీలు, విద్యా, ఉపాధి వ్యవస్థకు దివిటీలు, విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా, పూర్వ విద్యార్థులు, అధ్యాపకుల కోరిక మేరకు గ్రంథాలయం ఏర్పాటు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదుపరి మందమర్రి కేకే విద్యా విహార్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కేకే విద్యా విహార్ విద్యా సంస్థల అధినేత గూటి షౌకత్ అలీ ఖాన్ కేకే విద్యా విహార్ పాఠశాల (చిన్న పాఠశాల) స్థలంలో ఆయన జ్ఞాపకార్థం గ్రంథాలయ ఏర్పాటు చేయాలని, ఇక్కడ ఈ స్థలంలో చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకుని, మమ్మల్ని ఓ దారిలో నిలబెట్టిన మా గురువు స్థలమైన ఈ స్థలం మాకు దేవాలయంతో సమానం అని, ఇక్కడ గ్రంథాలయం ఏర్పాటుతో మందమర్రిలో ఉన్న ఎంతో మంది విద్యార్థుల విద్యకు, ఉద్యోగులకు ఉపయోగపడుతుందని తెలిపారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**భైంసా టౌన్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో సూర్య దినపత్రిక ముధోల్ ఆర్ సి డాక్టర్ చాతరాజు దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో 2025వ నూతన సంవత్సరపు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఏ జబ్బర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కొనసాగే అధికారిక,అణాధికారిక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో ప్రచురిస్తూ తమ పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి,పత్రిక విలేకరులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,ఉపాధ్యాయులు మినహాజ్,నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,భైంసా టౌన్ రిపోర్టర్ సాయినాథ్,రూరల్ రిపోర్టర్ నరేష్,తదితరులు ఉన్నారు.



## పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత

## శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల

**మందమర్రి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో నజీర్ సౌండ్ సిస్టం నేతృత్వంలో మంచిర్యాల అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ వారి సహాయ సహకారాలతో నిర్వహించిన




పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ఘన విజయం సాధించింది. శుక్రవారం సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శివనీతి రాజశేఖర్ పాల్గొని క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచిస్తూ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఫైనల్ మ్యాచ్ లో మొదటి బహుమతి మందమర్రి శ్రీ చైతన్య హైస్కూల్ సాధించగా కెప్టెన్ అఖిల్ ట్రోఫీ నీ అందుకున్నారు. అలాగే గ్రేస్ లిటిల్ హార్ట్స్ హైస్కూల్ రెండోవ బహుమతి సాధించింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల యాజమాన్యంతో పాటు కార్యక్రమ నిర్వాహకులు సమీర్, గుల్షన్, శ్రీను, ప్రసాద్, చంటి, బాబ్బీ, హనీఫ్, శ్రీకాంత్, శశి, సాయి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడీగా యువ నాయకులు కాల్వ నరేష్ నియామకం

**సారంగాపూర్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడీగా మలక్ చించొలి



గ్రామానికి చెందిన కాల్వ నరేష్ నియమితులయ్యారు. బిజెపి శాసనసభ పక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసంలో కాల్వ నరేష్ ను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని తెలిపారు. బిజెపి పార్టీ మండల నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యల కోసం పాటుపడదామన్నారు. నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తున్నారని అన్నారు. ఇప్పటికే మండలం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కి మండల నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ కరిపేవిలాస్ అయిండ్ల మధు మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సప్తమ ఉత్సవ ముగింపు వేడుకలు

**సారంగాపూర్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండల కేంద్రంలో సప్తమ ఉత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా జెండా గల్లి కాలని సభ్యులు జరుడు గుంజ ఏర్పాట్లు చేసారు. గాత కొన్ని సంవత్సరాల నుండి ఉత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మం జీవిత చరిత్ర కోలాటం జడ కొప్పు చిందు యక్షగానం బుర్ర కథలు ఎల్లమ్మ ఆటలు జానపదాలు పల్లె సంస్కృతి సంప్రదాయాలు మర్చిపోవదని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. జారుడు గుంజ గత కొన్ని సంవత్సరాలుగా టేకులపల్లి సాగర్ వారి బృందం తో విజయం సాధిస్తున్నారు. వారి బృందానికి కాలనీ సభ్యులు సన్మానం చేసి అభినందించారు.





## పదవి విరమణ పొందిన కార్మికునికి ఐఎన్టీయూసి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని ఆర్కే ఓసీపిలో ఫిట్టర్గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పిల్లి పరంధామయ్య దంపతులను ఐఎన్టీయూసి




ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఆర్కే ఓసిపి లో గనిపై ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన కార్మిక దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి చెప్పాల రమేష్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యమని, పదవి విరమణ పొందిన కార్మికులు అంకితభావంతో పనిచేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి శేష జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు, ఐఎన్టీయూసి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## నేడు బాసరకు కాషాయ సైన్యం కదలి రావాలి-బిజెపి

## భైంసా మండల ప్రధాన కార్యదర్శి బండారి అశోక్

**భైంసా రూరల్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపుమేరకు నేడు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బాసరకు తరలివచ్చి గంగా నది స్నానపు ఘాట్ల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలని భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్ పిలుపునిచ్చారు. అంతేకాకుండా హిందువుల పండుగల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

# బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్

**మందమర్రి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పురపాలక సంఘం నూతన కమీషనర్ గా తుంగపిండి రాజలింగు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ను మున్సిపల్ కార్యాలయం సిబ్బంది డిప్యూటీ ఇంజనీర్ ఏం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు ఏ రాణి, డి లక్ష్మీ రాజు, బంగారు శ్రీనివాస్, ఏ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. అలాగే పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మున్సిపల్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు, కమిషనర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి, మరిన్ని ఉన్నత పదవులు అలకించాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు

**లక్సెట్టిపేట, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**

మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కేక్ కట్ చేసి గద్దర్ సేవలను కొనియాడారు. అనంతరం అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు ముల్కల రాందాస్ మాట్లాడుతూ ప్రజా నౌకగా పేరొంది ఎన్నో సామాజిక ఉద్యమాలకు గద్దర్ పునాదిగా నిలిచాడన్నారు. ముఖ్యంగా సమాజంలో అణగారిన వర్గాల హక్కుల సాధనకు మార్గనిర్దేశకుడిగా నిలిచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా, అమరుడిగా నిలిచాడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాటలతో సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయుడు గద్దర్ అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. తన దేశంలో ప్రజలందరికీ సరైన న్యాయం జరిగేవరకు పోరాటాలు తప్పవని గొంతెత్తిన ధీరుడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భైరం రవి, నాయకులు గరిసే రవి, పెండెం సత్తన్న, చుంచు రమేష్, అడ్లూరి దేవేందర్, ప్రేమ్ సాగర్, రాజన్న,శ్రీధర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నీ స్థాయి మరిచిపోయి విమర్శిస్తే

# సహించేది లేదు

### - టిపిసిసి ప్రధాన కార్యదర్శి: పిన్నింటి రఘునాథరెడ్డి



**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**

మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రాజా రమేష్ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిచారు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు, ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ..

అసెంబ్లీ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఆశించి అది రాని పక్షంలో భంగపాటుకు గురై బీఆర్ఎస్ లో చేరి వ్యక్తిగతంగా, కావల్సుకొని కాంగ్రెస్ పార్టీని ముఖ్య మంత్రి ఎమ్మెల్యేలపై నిందలు వేయడం సిగ్గుచేటని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన 14 నెలల్లో చెన్నూరు నియోజవర్గానికి సుమారు 800 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేయిస్తున్నారు. 100కోట్ల తో జోడు వాగుల వంతెన శాంక్షన్, 10 సంవత్సరాల క్రితం క్యాతనపల్లి ఫ్లైఓవర్ మంజూరు చేయించిన చేయించింది గుర్తు చేశారు, వివేక్ ఎమ్మెల్యేగా వచ్చినప్పటి నుంచి సుమారు 18 కోట్లు చెల్లించి ఫ్లైఓవర్ పనుల్లో పురోగతిని సాధించి చివరి దశ చేరుకున్నదని, చెన్నూర్ నియోజకవర్గంలోని ఇంటర్నల్ రోడ్స్, డ్రైనేజ్ కాలువలు, సీసీ రోడ్లు, మహిళాల కోసం డ్వాక్రా నిధులు, విద్యార్థుల కోసం 240 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ పనులకు నిధులు విడుదల చేయించారు. ఇవన్నీ అభివృద్ధి పనులు రాజా రమేష్ మీ కళ్ళకు కనబడట్లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మేమే కట్టించినం అని చెప్పే బీఆర్ఎస్ నాయకులు ఈరోజు లక్ష ఇరవై వేల కోట్లతో కట్టిన ప్రాజెక్ట్ కుంగిపోవటంతో చుక్క నీళ్లు లేవు. విద్యార్థులకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు గత ప్రభుత్వం అని మీడియా ముఖంగా తెలియజేశారు. గత సంవత్సరకాలంలో 55వేల ఉద్యోగాలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, ఇక రెండు లక్షల రూపాయల రుణమాఫీ దేశంలో ఏ ఒక్క రాష్ట్రం ఇంతవరకు అమలు పరిచలేదని, అలాగా ఏక కాలంలో అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి లక్ష డెబ్బై ఎనిమిది వేల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువస్తే కడుపు మంటతో ఆయనను అవమానవిస్తున్నారని,రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించటం లో రేవంత్ తన మార్క్ ను చూపిస్తున్నారని అందుకే కనీసం కార్యకర్త స్థాయికి కూడా పనికిరాని రాజ రమేష్ ఈరోజు ముఖ్యమంత్రి పైన వ్యక్తిగత దూషణలకు దిగితే సహించేది లేదని, ఈ నియోజకవర్గం నుంచి తరిమి చేయాల్సి వస్తుందని ఖబర్దార్ రాజ రమేష్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కానీ రాజా రమేష్ ని స్థాయి ఏంటో ముందు తెలుసుకో అని హెచ్చరించారు. ఒక జాతీయ నాయకుడుపై విమర్శలు గుప్పించటం ముమ్మాటికీ తప్పే అని తీవ్రంగా కండించారు. రాజా రమేష్ దళితులకు గత ప్రభుత్వం ఏం చేసిందో ఒక్కసారి నువ్వే ఆలోచించుకొ అని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుపేద దళితులకు కాకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు దళిత బంధు ఇచ్చినపుడు ఇదే రాజ రమేష్ ఎక్కడున్నాడని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు ఆత్మీయ భరోసా ఇటువంటి ఏ స్కీం ని కూడా గత పది సంవత్సరాలలో కేసీఆర్ అమలు చేయలేకపోయాడని తెలిపారు. ఇవ్వాళా రాజా రమేష్ ఒక డాక్టర్‌గా పని చేసావు నీ వేషధారణ అటు డాక్టర్ లాగా ఉండదు ఇటు రాజకీయ నాయకుడిలాగా ఉండదు, అలాంటి వాడివి నీవు ముఖ్యమంత్రి వేషధారణ మీద కామెంట్ చేయడం ముమ్మాటికి సమంజసం కాదు. నువ్వు ఇకనైనా నీ యొక్క ప్రవర్తన తీరును, మాట తీరును మార్చుకోకపోతే ముమ్మాటికి నీన్ను చెన్నూర్ నియోజకవర్గంలో తిరగనివ్వము అని హెచ్చరించారు.పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్ జాతీయ నాయకులు కాంగ్రెస్ ఎంపీ అయిన రాహుల్ గాంధీ వ్యక్తిత్వాన్ని వారసత్వాన్ని కించపరుస్తూ వారి యొక్క డిఎన్ఏ మహాత్మ గాంధీ డీఎన్ఏ ల గురించి అసభ్యంగా కించపరిచే వ్యాఖ్యలు చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రతిసారి మీడియా ముందు ఇష్టానుసారంగా దొంగ, అసమర్థుడు,నీచమైన ముఖ్యమంత్రి, హిట్లర్ పాలన, రాక్షస పాలన, కామన్ సెన్స్ లేదని యదేచ్చగా ముఖ్యమంత్రి పై అవమానకార రీతిలో మాట్లాడిన రాజా రమేష్ వాక్యలు ముమ్మాటికీ ఆమోదయోగ్యమైనవి కాదు. ఆయన మాటలు సమాజానికి ఆమోదకర రీతిలో లేకుండా కేవలం అధికార కాంగ్రెస్ పార్టీని నిందించడం, ముఖ్యమంత్రిని అవమానపరచడము కోసమే చెన్నూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను చేపడితే రాబోయే రోజుల్లో నువ్వు క్యాతనపల్లి పురవీధుల్లో తిరగవ్వమని, తస్మాత్ జాగ్రత అని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో టిపిసిసి కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపీపి మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, పలిగిరి కనకరాజు, మాజీ చైర్మన్ జంగం కళ,మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, బూడిగా శ్రీను,రామ్ సాయి,రామ కృష్ణ,బోనగిరి రవీందర్, కుర్మ సురేందర్, శ్రీను,రామస్వామి,పందిరి లింగయ్య, శివ, చంద్రయ్య, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగోబా ఆలయంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

### - మంత్రి సీతక్క, జిల్లా నేతలతో కలిసి నాగోబా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ (మావల )జనవరి 31:-సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీల ఆరాధ్య దైవం, ప్రముఖ పుణ్య క్షేత్రం ఆదిలాబద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా ఆలయంలో నేడు గిరిజన దర్బార్ సందర్భంగా రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కతో, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి నేడు నాగోబాను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న మహా జాతరలో భాగంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి తోడ్పాటుకు ప్రభుత్వం తరుపున నిర్వహించే కార్యక్రమానికిగాను మంత్రి సీతక్క , ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు , ఎమ్మెల్సీ దండే విట్టల్ , సత్తు మల్లేష్ , తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి హాజరవ్వగా వారికి సాదరంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపురావు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పార్లమెంటు ఇంచార్జి ఆత్రం సుగుణక్క, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్ రావు తదితరులతో కలిసి నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట నలిమెల నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, వెంకటేష్,కిరణ్,ఫేరోజ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి

**వాంకిడి జనవరి 31సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శుక్రవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గద్దర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జాతిని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడిగా ప్రజా యుద్ధనౌకగా ఖ్యాతి పొందిన గొప్ప యోదుడని కొనియాడారు. తన ఆట పాటలతో అనగారిన ప్రజలను చైతన్య పరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్రె విజయ్, విలాస్ ఖోబ్రగడె. రాజేంద్రప్రసాద్. దుర్గం సందీప్, గుర్నులె నారాయణ. శాంరావు, రోషన్, ప్రతాప్, ఇంద్రజిత్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## అజాగ్రత్త గా లారీ నడిపి వ్యక్తి మృతి కి కారణం అయినా డ్రైవర్ పై కేసు నమోదు.

**మంచిర్యాల టౌన్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని కాలేజీ రోడ్డు లో ని వైకుంఠ ధామం నిర్మాణానికి మట్టి తరలిస్తున్న లారీ డ్రైవర్ తెండ్రా ఉదయ్ మట్టి అన్లోడ్ చేసే సమయం లో నిర్లక్ష్యం గా, అజాగ్రత్త లారీ జాకీ పైకి లేపడం తో క్లీనర్ సాయి పైన ఉన్న విద్యుత్ తీగలుకు తగిలి కింద పడి మృతి సాయి మృతి చెందాడు. సాయి తండ్రి కోట నాగేందర్ ఇచ్చిన పిర్యాదు మేరకు మంచిర్యాల సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూనట్టు తెలిపారు.

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**బెజ్జూర్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలో గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ ప్రవిన్ కుమార్ తెలిపారు.రంగాపూర్ క్రాస్ రోడ్ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా లంబాడిగూడ గ్రామానికి చెందిన కుసోట్ మంజి అనే వ్యక్తి లంబడిగూడ నుండి బెజ్జూరుకు మోటార్ సైకిల్ పై పది లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.గుడుంబా,మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గుడుంబా తయారుచేసినా,అమ్మినా చర్యలు తప్పవని అన్నారు.

## ఆటో- బస్సు ఢీ ఒకరు మృతి

**బోథ్, జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

బోథ్? మండలంలోని కుచులాపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ సమీపంలో రహదారిపై ఆటో,బస్సు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే. నిర్మల్ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మారెడ్డి(55) బోథ్ మండలం ధన్నూర్'బి' గ్రామంలో ఉండే తన కూతరు మార లావణ్యరెడ్డి ఇంటికి 5 క్వింటాళ్ల బియ్యాన్ని తీసుకొని ఆటోలో వస్తున్నాడు. కాగా మండలంలోని కుచులాపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ సమీపంలో బోథ్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న టీఎస్01యూఏ1113 నెంబర్ గల ఆర్టీసీ బస్సును నిర్మల్? నుంచి బోథ్ వైపు ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్? గంజేవార్? వసంతకృష్ణ వేగంగా ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ వసంతకృష్ణ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతన్ని నిర్మల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి అల్లుడు మార జైపాల్?రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్.ప్రవీణ్?కుమార్ తెలిపారు.



## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కి సన్మానం.

**మంచిర్యాల టౌన్, జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో భవన్ లో జిల్లాలో అతివేగంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు టీఎన్జీవో సభ్యత్వాలను తొంబై శాతం పూర్తి చేసిన సందర్భంగా, జిల్లాలోని ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తున్న మంచిర్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరిని,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు.తొంబై శాతం సభ్యత్వం చేయడంలో సహకరించిన మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ని,తెలంగాణ పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోరం లో సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ఏ చంద్రమౌళిని రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి గా కలెక్టర్ చేతులమీదుగా అవార్డ్స్ పొందిన టీఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి ని,మందమర్రి యూనిట్ కార్యదర్శి సతీష్ ని జిల్లా కమిటీ సభ్యులు,యూనిట్ కమిటిని సన్మానించారు.ఈ కార్యక్రమం లో టిఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి,శ్రీనివాస్,రామ్ కుమార్,అంజయ్య,నరేందర్ సంయుక్త కార్యదర్శిలు సునీత,పబ్లిసిటీ సెక్రటరీ యూసఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్ మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ మందమర్రి యూనిట్ అద్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్,కుమార్, ప్రణవానంద్,తదితరులు పాల్గొన్నారు.

## సోనాల గ్రామానికి మరో ఎంపీటీసీ 2 ఏర్పాటు చేయండి.

**బోథ్, జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**

సోనాల గ్రామానికి మరో రెండు అదనంగా ఎంపీటీసీ స్థానలను ఏర్పాటు చేయాలని బోత్ ఎంపీడీవో ఎల్ రమేష్ కు సోనాల మండల నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనాల గ్రామం జనాభా 2011 ప్రకారం 4433 వేల జనాభా ఉన్నది కావున మరో రెండు ఎంపీటీసీ స్థానాలకు అవకాశం ఇవ్వాల్సిందిగా మనవి చేయడం జరుగుతుందని అన్నారు. 2024-25 సంవత్సరం ప్రకారం రెట్టింపు జనాభా పెరిగిందని అధికారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి , నాయకులు భీంరావ్ పాటిల్, పంచాక్షరి , మునీశ్వర్ సోమన్న, అమృత్ రావు పాటిల్, భోజన్న, లంక విజయ్, ప్రేమ్ రాజ్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు